జనవరి 24, 2003

ఎ.పి. (డిపిఆర్ సీరిస్) సర్క్యులర్ సం.73 (జనవరి 24, 2003)

భారతీయ రిజర్వు బ్యాంకు

మారకం నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం

ముంబాయి - 400 001

ఎ.పి. (డిపిఆర్ సీరిస్) సర్క్యులర్ సం.73

విదేశీ మారకంలో అధికృత డీలర్ లందరికీ

మహాశయా,

**విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999**

**కరెంట్ ఖాతా లావాదేవీలు - విదేశంలో అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల వినియోగం**

విదేశీ మారకం నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమావళి 2000కు ప్రకటిస్తున్న భారత ప్రభుత్వ ప్రకటన సం.జి.ఎస్.ఆర్.381(ఇ) తేదీ: మే 3, 2000 పట్ల అధికృత డీలర్‌ల సావధానంగా ఉండాలని కోరడమైంది. ఈ ప్రకటనను 2001, మార్చి 31న సవరించడమైంది. చూడండి ప్రకటన నం.ఎస్.2.301(ఇ). ఇందులో కొన్ని కరెంట్ ఖాతా లావాదేవీలకు విదేశీమారకాన్ని తీసుకోవడాన్ని నిషేధించడమైంది. మరికొన్ని లావాదేవీల మీద ఆంక్షలు విధించడమైంది.

2. భారత ప్రభుత్వం, ప్రకటన సం.జి.ఎస్.ఆర్.381(ఇ) తేదీ: మే 3, 2000న సవరిస్తూ ప్రకటన సం.జి.ఎస్.ఆర్.33 (ఇ) తేది 15 జనవరి, 2003 (ప్రతిని జతపరచడమైంది) ను జారీ చేసింది. తదనుగుణంగా, ముందుగా రిజర్వు బ్యాంకు ఆమోదం పొందాలనే విదేశీ మారకం నిర్వహణ కరెంట్ ఖాతా లావాదేవీలు నియమావళి 2000 లోని నియమం 5 లోని ఆంక్షలు, భారతదేశం వెలుపల సందర్శనలో ఉన్నపుడు, కార్డు పరిమితి మేరకు, ఖర్చుల నిమిత్తం చెల్లింపు చేయడానికి నివాసులు అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను వినియోగించుకోవడానికి

వర్తించవని అధికృత డీలర్‌లకు తెలియజేయడమైంది. అంతేకాకుండా విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 పరిధిలో అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల (ఐసిసి) వినియోగం మీద రిజర్వ్ బ్యాంకు ప్రత్యేకంగా క్రమ వస్తువు వారీ గరిష్ఠ పరిమితిని విధించలేదు. అయితే లాటరీ టిక్కెట్లు, నిషిద్ధ మేగజైన్‌లు వంటి నిషేధించిన వస్తువులను కొనుగోలు చేయడానికి స్వీప్-స్టేక్స్‌లో పాల్గొనడానికి కాల్-బాక్ సేవలకు చెల్లింపు వంటి వాటికి ఐసిసిల వినియోగం మీద ఆంక్షలు కొనసాగుతాయి.

3. అధికృత డీలర్‌లు, సర్క్యులర్‌లోని అంశాలను తమ సంబంధిత విభాగాల దృష్టికి తీసుకపోవచ్చు.

4. ఈ సర్క్యులర్‌లో ఉన్న సూచనలను విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్ 10(4), సెక్షన్11(1) కింద జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్

---

భారత రాజ పత్రం

అసాధారణ

భాగం-11-సెక్షన్-3-సబ్ సెక్షన్ (1)

అథారిటీ ద్వారా ప్రచురితం

న్యూ ఢిల్లీ, గురువారం, జనవరి 16, 2003, పుష్య 26, 1929

సం.23 ఆర్థిక, కంపెనీ వ్యవహారాల శాఖ

(ఆర్థిక వ్యవహారాల శాఖ)

ప్రకటన

న్యూ ఢిల్లీ

జనవరి 15, 2003

జి.ఎస్.ఆర్.33(ఇ) - విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్ 5, సబ్ సెక్షన్ (1) తో పాటు సెక్షన్ 46 లోని సబ్-సెక్షన్ (2) క్లాజు (ఎ) ద్వారా కూడా

సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, రిజర్వు బ్యాంకుతో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వం, ప్రజా ప్రయోజనం దృష్ట్యా అవసరమని భావించి, విదేశీ మారకం నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమావళి 2000లో కింది సవరణలు చేసింది.

1. సంక్షిప్త నామం - ప్రారంభం : 1) ఈ నియమావళిని విదేశీ మారకం నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) (సవరణ) నియమావళి, 2003 అని పేర్కొనవలసి ఉంటుంది. 2) ఇవి, అధికారిక గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి.
2. విదేశీ మారకం నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమావళి, 2000లో, నియమం 6 తరవాత కింది నియమాన్ని చేర్చాలి.

   "7. భారతదేశం వెలుపల ఉన్నప్పుడు అంతర్జాతీయ క్రెడిట్ కార్డ్ వినియోగం : ఒక వ్యక్తి భారతదేశం వెలుపల సందర్శనలో ఉన్నప్పుడు అయ్యే ఖర్చులను భరించడానికి ఆ వ్యక్తి చెల్లింపులు చేయడానికి అంతర్జాతీయ క్రెడిట్ కార్డు వినియోగానికి సంబంధించి నియమం 5 లో ఉన్నదేదీ వర్తించదు".

పీఠ సూచిక : ప్రధానమైన నియమావళి, అధికార గెజిట్‌లో ప్రచురితమైంది. భాగం II సెక్షన్ 3, సబ్ సెక్షన్ (1)లో జి.ఎస్.ఆర్.381(ఇ), తేది: మే 3, 2000, తదుపరి సవరించడమైంది. చూడండి ఎస్.ఒ.301(ఇ) తేది: మార్చి 30, 2001

(ఎఫ్.నం.1/5/ఇసి/2000 సంపుటం 11)

సంజీవ మిశ్రా

సంయుక్త కార్యదర్శి